www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 7 ఫిబ్రవరి 2024
5
వైఎస్ఆర్

నులి పురుగులను నిర్మూలిద్దాం : కలెక్టర్

కడప అర్బన్ : నులిపురుగులను నిర్మూలిస్తేనే పిల్లలను ఆరోగ్యవంతమైన భావిభారత పౌరులుగా తీర్చగలమని కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో 'ఈనెల 9న నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం' పైనగర కమిషనర్ ప్రవీణ్ చంద్, డిఎంహెచ్ఒ డాక్టర్ నాగరాజుతో కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, అనుబంధ శాఖల అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 9న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా నులిపురుగులను నివా రించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో విద్యార్థులకు పంపిణీ చేయనున్నారని తెలిపారు. ఇందు కోసం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, మున్సిపల్, పంచాయతీ, పట్టణ, గ్రామీణ అభివృద్ధి శాఖా అధికారులను సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

'బుగ్గన'పైనే భరోసా

- కదలని జిఎన్ఎస్ఎస్ ఫేజ్-2
- ఉక్కు పరిశ్రమ పనుల్లో కదలికేదీ?
- ఎత్తిపోతలకు మోక్షమెప్పుడో?!
- నేడే ఆశల బడ్జెట్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

రాష్ట్ర బడ్జెట్ 2024-25 సమర్పణకు సర్వం సిద్ధమైంది. రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి బుధవారం ప్రవేశపెట్టనున్నారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయం, పారిశ్రామికం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్న నేపథ్యంలో బడ్జెట్‌పై ఆశలపై అందరి దృష్టి నిలిచింది. ఏడాదిన్నరగా పారిశ్రామికానికి మౌలిక వసతుల కల్పనలో కదలిక వచ్చినప్పటికీ పరిశ్రమల ఏర్పాటు నానాటికీ ఆలస్యమవుతోంది. ఈ ఏడాదిలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అవుతుందని చెప్పవచ్చు. జిల్లా ఇరిగేషన్ ఇంజినీరింగ్ యంత్రాంగం ప్రధాన సాగునీటి ప్రాజెక్టులకు గతేడాది తరహాలోనే సుమారు రూ.2,700 కోట్ల కేటాయించాలని కోరుతూ ప్రతిపాదనలు అందజేసింది. జిఎన్ఎస్ఎస్ ఫేజ్-2 ప్యాకేజీ పనులు, కుందూ-పెన్నా, కాలేటివాగు ఎత్తిపోతలు, రాజోలు, జొలదరాశి, యురేనియం బాధిత గ్రామాలకు తాగునీటి సరఫరా ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో కేటాయింపులు చేయాల్సి ఉంది. పాదయాత్ర సందర్భంగా జగన్ ఇచ్చిన హామీ ప్రకారం మూడేళ్లలో స్టీల్‌ప్లాంట్ నిర్మాణం పూర్తి చేస్తామని హామీ అమలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారింది. మూడేళ్లలో ఉక్కు పరిశ్రమను ప్రారంభిస్తామనే గడువు ముగిసినప్పటికీ శంకుస్థాపనల దశలోనే కొట్టు మిట్టాడుతోంది. జిఎన్ఎస్ఎస్ ఫేజ్-2 కాంట్రాక్టుల రివర్స్ టెండరింగ్ పేరుతో ఎటువంటి పురోగతీ లేకుండా పోయింది. ఇటీవల జిఎన్ఎస్ఎస్ ప్యాకేజీ-1, ప్యాకేజీ-2 ప్యాకేజీ-3 పనులకు టెండర్లు నిర్వహించడం మినహా మిగిలిన ప్యాకేజీ-4, ప్యాకేజీ-5, ప్యాకేజీ-6, ప్యాకేజీ-7 పనుల్లో ఎటువంటి పురోగతి లేకుండా పోయింది. రూ.1357 కోట్లతో రాజోలి, రూ.1312 కోట్లతో జొలదరాశి, రూ. 564 కోట్లతో కుందూ-పెన్నా ఎత్తిపోతల, రూ.5 వేల కోట్లతో కాలేటివాగు ఎత్తిపోతల పథకం పనులకు భూసేకరణ, అడ్డంకుల కారణంగా ముందుకు సాగడం లేదు. పులివెందుల నియోజకవర్గ పరిధిలోని యురేనియం బాధిత గ్రామాలకు తాగునీటి పైప్‌లైన్ పనులు సాకారానికి నోచుకోలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటనల సందర్భంగా ఆయా పనుల పురోగతిని ఏకరువు పెట్టడానికి ప్రాధాన్యత ఇవ్వడం తెలిసిందే. అయినప్పటికీ ఆశించిన పురోగతి కనిపించడం లేదు. జిల్లా వ్యాప్తంగా గండికోట, సోమశిల, పైడిపాలెం నిర్వాసితుల సంగతిని పట్టించుకోవడం లేదు. గండికోట నిర్వాసితులకు పెంచిన పరిహారం ఎప్పటికి అందుతుందో తెలియడం లేదు. తెలుగుగంగ, చిత్రావతి, సర్వరాయసాగర్ రిజర్వాయర్ల లీకేజీ పనులు దశాబ్దాల తరబడి నిరీక్షి స్తుండడం తెలిసిందే. తెలుగుగంగ ఇంజనీరింగ్ యంత్రాంగం తాజాగా రూ.125 కోట్ల మేరకు ప్రతిపాదనలు పంపించింది. జిఎన్ఎస్ఎస్ ఫేజ్-2, టిజిపి ప్రతిపాదనల్లో ఏమేరకు కేటాయింపులు ఉంటాయో వేచి చూడాల్సి ఉంది.

ఎర్రచందనం స్మగ్లర్ల ఘాతుకం

- వాహనంతో ఢీకొట్టడంతో కానిస్టేబుల్ మృతి
- స్మగ్లింగ్ సమాచారంతో అడ్డుకునేందుకు వెళ్లిన సిబ్బంది
- మృతుడి కుటుంబానికి రూ.30 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన టాస్క్‌ఫోర్స్ డిఐజి, ఎస్‌పి, అటవీ అధికారులు

అన్నమయ్య జిల్లాలో ఎర్రచందనం స్మగ్లర్లు ఘాతుకానికి పాల్పడ్డారు. విధినిర్వహణలో ఉన్న పోలీసులకు తెలియదు కాబోలు, తాము ఎదుర్కోబోతోంది మానవత్వంలేని కరడు కట్టిన మానవ మృగాలను అని. ఎర్రచందనం స్మగ్లర్లు పోలీసులకు పట్టుబడకుండా తమను తాము కాపాడుకుంటూ, తమ వెంట ఉన్న ఎర్రచందనం దుంగలు వారికి అందకుండా ఉండేందుకు ఎంతటికైనా తెగిస్తారని ఊహించలేదు పాపం. ఏమైతేనే ఎర్రచందనం దుంగలను తరలిస్తున్న స్మగ్లర్లు విధి నిర్వహణలోని ఓ కానిస్టేబుల్‌ను బలిగొన్నారు. ఫలితంగా మృతుడి భార్య, ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు. మార్చురీలోని కానిస్టేబుల్ మృతదేహాన్ని చూడ వచ్చిన కుటుంబ సభ్యులు, బంధువుల రోధనలతో పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం విషాదంతో నిండుకుంది.

పోలీసుల అదుపులో ఎర్రచందనం స్మగ్లర్లు

దాడిలో మృతిచెందిన కానిస్టేబుల్ బి. గణేష్

బి. గణేష్ (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి-పీలేరు

విధి నిర్వహణలో ఉన్న ఎపిఎస్‌పి 14వ బెటాలియన్ కానిస్టేబుల్ బి.గణేష్ (40)పై ఎర్రచందనం స్మగ్లర్ల వాహనం దూసుకు పోయిన ఘటనలో కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన అన్నమయ్య జిల్లా కంభంవారిపల్లె మండలంలో చోటు చేసుకుంది. అన్నమయ్య జిల్లా ఎస్‌పి బి.కృష్ణారావు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సత్యసాయి జిల్లా ధర్మవరం గుట్టకిందపల్లికి చెందిన గణేష్ (40) ఎపిఎస్‌పి 14వ బేటాలియన్ 2013వ బ్యాచ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. తిరుపతి టాస్క్‌ఫోర్స్‌కు డిప్యూటేషన్‌పై వచ్చారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై మంగళవారం తెల్లవారుజాము మూడు గంటల ప్రాంతంలో టాస్క్‌ఫోర్స్‌కు అందిన రహస్య సమాచార మేరకు తిరుపతి నుంచి కంభంవారిపల్లె మండలంలోని గుండ్రేవారిపల్లి క్రాస్‌కు టాస్క్ ఫోర్స్ సిబ్బంది చేరుకుని, వాహనాల తనిఖీ చేపట్టింది. పోలీసులను పసిగట్టిన స్మగ్లర్లు తమ వాహనం దారి మళ్లించే ప్రయత్నంలో విధుల్లో ఉన్న గణేష్‌ను ఢీకొంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్‌ను పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు చెప్పారు. ఈ ఘటనలో ఏడు ఎర్రచందనం దుంగలతో సహా ఇద్దరు నిందితులు పట్టుబడ్డారని, పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి, అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య అనూష, దేహన్ష్, రాజ్ కిషోర్ అనే ఇద్దరు కుమారులున్నారు.

మృతుడు కానిస్టేబుల్ బి.గణేష్ భౌతిక కాయాన్ని ఎస్‌పి కృష్ణా రావు సందర్శించి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను కలిసిన తాము అండగా ఉంటామంటూ ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మృతుని కుటుంబానికి రూ.30 లక్షలు ఆర్థిక సాయం అందజేసినట్లు ప్రకటించారు. ముద్దాయిలను అరెస్టు చేసి కఠినంగా శిక్షిస్తామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అన్నమయ్య జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్, పీలేరు ఫ్లైయింగ్ స్క్వాడ్ డిఎఫ్ఒ జె.వి.సుబ్బారెడ్డి, తిరుపతి అటవీశాఖ టాస్క్‌ఫోర్స్ డిఎఫ్ఒ శ్రీనివాసులు, మదనపల్లి అటవీశాఖ సబ్ డిఎఫ్ఒ శ్రీని వా సులు, పీలేరు అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ రామ్లానాయక్, ఇతర అటవీశాఖ అధికారులు, సిబ్బంది ఎపిఎస్‌పి కానిస్టేబుల్ బి.గణేష్ భౌతిక కాయాన్ని సందర్శించి విచారం వ్యక్తం చేశారు. ముద్దాయిలు ఎంతటివారైనా పట్టుకుని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మీడియాకు తెలిపారు. మృతుని భార్య, కుటుంబ సభ్యులను ఓదార్చి మనో నిబ్బరంతో ఉండాలని, ప్రభుత్వ పరమైన సహాయ సహకారాలు అందించడానికి వీలైనంత త్వరగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటాం : డిఐజి

కానిస్టేబుల్ బి.గణేష్ కుటుంబాన్ని ఆదుకుంటామని టాస్క్‌ఫోర్స్ డిఐజి శ్రీనివాస్ తెలిపారు. పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న ఆయన మాట్లాడుతూ విధినిర్వహణలో ఉన్న కానిస్టేబుల్‌ను తమ శాఖ కోల్పోవడం బాధాకరమన్నారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం తరపున అందాల్సిన అన్ని సహాయ, సహకారాలు త్వరగా అందేలా చూస్తామని తెలిపారు. మృతుడి భార్యకు ఉద్యోగం ఇచ్చేందుకు ప్రతిపాదిస్తామని పేర్కొన్నారు. మృతుడి భార్యను పరామర్శించి, మానసిక స్థైర్యాన్ని అందించారు.

మృతుడి భార్యకు ధైర్యం చెబుతున్న టాస్క్‌ఫోర్స్ డిఐజి శ్రీనివాసులు

మాట్లాడుతున్న అన్నమయ్య జిల్లా ఎస్‌పి కృష్ణారావు

జిబిలు విడుదల చేయాలని మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-కడప అర్బన్

డిశంబర్ 26 నుంచి జనవరి 10 వరకు నిర్వహించిన మున్సిపల్ కార్మికుల సమ్మె కాలంలో ప్రభుత్వం ఒప్పుకున్న డిమాండ్లకు సంబంధించిన జిఒలు వెంటనే విడుదల చేయాలని కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందరంగా నగర కమిటీ అధ్యక్షులు సుంకర రవి, జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి కంచుపాటి తిరుపాలు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే జిఒ రూపాన విడుదల చేయాలన్నారు. డ్రైవర్లకు రూ. 24,500, పారిశుధ్య కార్మికులకు రూ. 21 వేలు క్లాప్ ఆటో డ్రైవర్లకు రూ.18,500, కోవిడ్ -19 కార్మికులను అప్కోస్‌లో చేర్చడం ఇంజినీరింగ్ సెక్షన్‌లో వారికి జీవో ప్రకారం వేతనాలు ఇవ్వడం వంటి హామీలు ఇచ్చి సమ్మెను విరమింప చేశారని, కానీ సమ్మె విరమించి దాదాపుగా నెల కావస్తున్నా ప్రభుత్వ వైపు నుంచి ఎలాంటి జీవోలు విడుదల కాలేదని తెలిపారు. జీవోలు విడుదల చేయకుండా కాలయాపన చేస్తే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. ఏ రోజైనా సమ్మెలోకి వెళ్తామని అందుకు కార్మికులంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుంకర కిరణ్, ఆదామ్, సాయి, పెంచలయ్య, రొద్ద ఆదాము దస్తగిరమ్మ లక్ష్మీదేవి పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** మున్సిపల్ కార్మికుల న్యాయమైన కోర్కెలు తీర్చాలని మున్సిపల్ కార్మిక సంఘ (సిఐటియు అనుబంధం) ప్రొద్దుటూరు శాఖ కార్యదర్శి సాల్మన్ కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ నాయకులు ప్రభుత్వంతో జరిపిన చర్చల వల్ల గతంలో చేసిన సమ్మె విరమించామని గుర్తు చేశారు. విడుదల చేస్తామన్న రెండు జిఒలలో ఒకటి తమకు ప్రతికూలంగా ఉందన్నారు. కార్మికులకు తోపుడు బండ్లు, పనిముట్లు ఇవ్వాలని కోరారు. అనంతరం సహాయ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షులు చంటి, కోశాధికారి రాఘవేంద్ర, ప్రమీలమ్మ, నీతమ్మ, గుర్రమ్మ, మరియమ్మ, మోహన్, జాకోబు, గుర్రప్ప పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ఇంటర్ ప్రాక్టికల్ నూతన విధానంపై అవగాహన

కడప అర్బన్ : నగరంలోని సెయింట్ జోసెఫ్ జూనియర్ కాలేజ్ సెమినార్ హాల్‌లో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పై సైన్స్ జూనియర్ లెక్చరులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐఒ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ నూతన విధానంలో ప్రాక్టికల్స్‌కు మార్కులు ఎంటర్ ఆన్‌లైన్ విధానం ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. పరీక్షల్లో ఎటువంటి అవకాశాలకు తావు ఇవ్వకుండా ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశానుసారం ప్రాక్టికల్స్ జరగాలని తెలియజేశారు. కార్యక్రమంలో డిఇఒ, జిల్లా స్పెషల్ ఆఫీసర్ జి .శ్రీనివాసులరెడ్డి, డిఇసి సభ్యులు పాల్గొన్నారు.

అందరూ విద్యావంతులు కావాలి

చెన్నూరు : కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో రామనపల్లెలో నిర్వహిస్తున్న 7 రోజుల స్పెషల్ క్యాంపులో భాగంగా మంగళవారం అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం నిర్వ హించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.విజయలక్ష్మి దేవి వాలంటీర్లతో కలిసి గ్రామంలో అక్షరాస్యతపై అవగాహన ర్యాలీని నిర్వ హించారు. ప్రతి ఇంటికి వెళ్లి గ్రామీణులతో మాట్లాడి ప్రతి ఇంట్లో అక్షరాస్యత కలిగిన కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారు. నిరక్ష రాస్యులకు అక్ష రాస్యత ప్రయోజనాలను తెలియజేసి ప్రతి ఒక్కరూ విద్యా వంతులు కావాలని తమ పిల్లలను తప్పకుండా పాఠశాలకు పంపించాలని కోరారు. రామణ పల్లెలో దాదాపు 3500 మంది జనాభా ఉన్నట్లు, అందులో 60 శాతం మంది ప్రజలు అక్షరాస్యులున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం బాషా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాలంటీర్లను అభినందించారు.

వ్యక్తిత్వం.. విజయానికి నాంది

కడప : వ్యక్తిత్వం అనేది ఒక వ్యక్తి వాస్తవ పరిస్థితుల పట్ల ప్రదర్శించే ప్రవర్తన ద్వారా వర్గీకరించబడిందని, ఈ చొరవ విజయానికి దారి తీస్తుందని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. స్టెప్ ఆధ్వర్యంలో మంగళవారం కొలుములపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ రాబోయే పరిస్థితులను అంచనా చేసి ఎవరు చెప్పకుండానే ఏదైనా ప్రారంభించగల సామర్థ్యాన్ని ప్రోయాక్టివ్ అంటారని తెలిపారు. కార్యక్రమంలో స్టెప్ ముఖ్య కార్య నిర్వహ ణాధికారి సి. సాయి గ్రేస్, సికె దిన్నె ఎంఇఒ బి. రమాదేవి స్టెప్ మేనేజర్ వి.వి. సుబ్బారాయుడు పాల్గొన్నారు.

భద్రతా నియమాలు పాటించాలి

కడప సిటీ : డ్రైవర్లు రహదారి భద్రతా నియమాలు పాటించాలని అడిషనల్ పోలీసు సూపరింటెండెంట్ లోసారి సుధాకర్, ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం కోటిరెడ్డి సర్కిల్ పరిధిలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ దగ్గర నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు అదనపు పోలీసు సూపరింటెండెంట్ జెండా ఊపి ప్రారంభించారు. రోడ్డు భద్రతపై వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలను ప్లకార్డుల ద్వారా ప్రదర్శించారు. కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మీరా ప్రసాద్ , పలువురు ట్రాఫిక్ పోలీసు అధికారులు, గజలక్ష్మి, భాస్కర్, డిప్యూటీ సిఎం రమణ, డబ్ల్యూఎం అజ్మతులా సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కడప అర్బన్ : మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే ఆర్థికాభివృద్ధి తోపాటు సమాజాభివృద్ధి సాధ్యమని యంగ్ మెన్స్ క్రిష్టియన్ అసోసియేషన్ (వైఎంసిఏ) సౌత్ ఈస్ట్ ఇండియా రీజనల్ చైర్మన్ డాక్టర్ రోలాండ్ విల్లియమ్స్, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ బెట్సీ విలియమ్స్ అన్నారు. మంగళవారం స్థానిక నబీకోటలోని రోసమ్మ మైనారిటీ ఎడ్యుకేషన్ అండ్ జియాన్ కళాశాల కస్పాండెంట్ వైఎంసిఏ కర్నూలు ప్రాజెక్టు చైర్మన్ రాజా రత్నం ఐజాక్, జిల్లా అధ్యక్షులు కె. పద్మాకర్ ఐజాక్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత, రీజినల్ ఉమెన్ అండ్ జెండర్ అసెంబ్లీ నిర్వహించారు. కార్యక్ర మానికి రాష్ట్రం నలుమూలల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

న్యాయ సహాయం అందించడమే లక్ష్యం : జడ్జి

ప్రజాశక్తి - కడప

యువతను పునరుద్ధరించడం, జైల్లో ఉన్న బాల నేరస్తులను గుర్తించి వారికి న్యాయ సహాయం అందించడమే పాన్ ఇండియా-2024 ప్రచారం ముఖ్య ఉద్దేశమని సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. మంగళవారం బద్వేల్ సబ్ జైలును జడ్జి సందర్శించారు. జిల్లా వ్యాప్తంగా కడప, ప్రొద్దుటూరు, రాయచోటి, రాజంపేట, జమ్మలమడుగు, బద్వేల్, పులివెందుల, కమలాపురం జైలులో న్యాయ సహాయంపై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రాయచోటి సబ్ జైల్ సూపరింటెండెంట్, పానెల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు, సిబ్బంది పాల్గొన్నారు

అభివృద్ధికి సహకరించాలి : ఎంపిపి

ప్రజాశక్తి- చెన్నూరు

మండలంలో జరుగుతున్న అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించాలని మండల పరిషత్ అధ్యక్షులు చీర్ల సురేష్ యాదవ్ అన్నారు . మండల పరిషత్ సభా భవనంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమావేశాల్లో తీర్మానించిన పనులు త్వరితగతిన జరగడంలేదని అధికారులు ప్రజా ప్రతినిధులు , ప్రత్యేక శ్రద్ధ వహించి పనులు పూర్తి చేయాలని ఆయన అన్నారు. కడప కర్నూల్ హైవేలో గతంలో ఇళ్ల స్థలాలు పోయిన బాధితులకు ఇంతవరకు స్థలాలు కేటాయించలేదని పేర్కొన్నారు. రామాలయం వీధి వెనుక నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, రెండో వార్డ్ నందు ఫోన్లో కనెక్షన్ ఇవ్వలేదని అని సభ దృష్టికి తెచ్చారు. సి.బుడ్డాయిపల్లి, కొండపేట గ్రామాల్లో నిలిచిపోయిన అంగన్వాడీ భవనాలను పూర్తిచేయాలని పేర్కొన్నారు. హౌసింగ్ ఎఇ మిలన్ మాట్లాడుతూ మార్చి చివరికి కాలనీలో ఇళ్లు పూర్తవుతాయని చెప్పారు. విద్యుత్ అసిస్టెంట్ ఎఇ మాట్లాడుతూ రామాలయం పక్క వీధిలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు చాలా సమస్య ఉందని దాని తొందరగా పరిష్కరించి ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎ.బి.ఎన్ గంగాధర్ మాట్లాడుతూ ఈనెల 16న వైఎస్ఆర్ చేయూత రూ. 18750.00 ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు నాల్గో విడత 1762 మందికి మంజూరయ్యాయని చెప్పారు. శిశు సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ మండలంలో 55 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా 41 సొంత భవనాల్లో నడుస్తున్నాయని పేర్కొన్నారు. కొండపేటలో హెల్త్ సెంటర్‌కు విద్యుత్ కనెక్షన్ లేకపోవడంతో రోగులు, వైద్య సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని సర్పంచ్ తుంగ చంద్ర యాదవ్, ఎంపిటిసి నాగిరెడ్డి సభ దృష్టికి తెచ్చారు. డాక్టర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుంచి 25 లక్షలు పెంచారని సభ దృష్టికి తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు మాట్లాడుతూ మండలంలో రెండు పిహెచ్‌సిలు ఉండాల్సి ఉండగా ఒకటి మాత్రం చెన్నూరులో ఉందని అని మరొకటి కొండపేట గ్రామంలో ఏర్పాటు చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు చిన్న(ఆర్ ఎస్ ఆర్) సొసైటీ సొసైటీ ప్రెసిడెంట్ అల్లి శ్రీరామ్ మూర్తి, అడవి శాఖ డైరెక్టర్ రమణ శ్రీలక్ష్మి, సర్పంచులు తుంగ చంద్ర యాదవ్, ఉమ్మడి సుదర్శన్ రెడ్డి, ఎంపిటిసినాగిరెడ్డి ,నిరంజన్ రెడ్డి, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం శర్మ, డిటి వెంకట రమణ, ఎంఇఒ గంగిరెడ్డి. సునీత, గంగాధర్, ఎపిఒ శైలజ, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ఎఒ శ్రీదేవి, అధికారులు పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి చీర్ల సురేష్‌యాదవ్

ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్‌కే ఉంది

కడప : టిడిపి ప్రభుత్వ హయాంలో బుగ్గవంక సుందరీకరణ ఎంత వరకు వచ్చింది, వైసిపి ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి చేశారో తెలపాలని, ప్రజలను ఓట్లు అడిగే హక్కు ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందని ఆ పార్టీ నగర అధ్యక్షులు వై. విష్ణు ప్రీతంరెడ్డి అన్నారు. 2024 ఎన్నికలు వస్తున్నాయంటే భయానక వాతావరణం కనిపిస్తుందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలను ఓటు అడిగే ధైర్యం, హక్కు కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని స్పష్టం చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కడప నియో జకవర్గంలో ఇప్పటివరకు 15 ఎన్నికలు జరిగాయని, ఇప్పటివరకు ఎప్పుడూ లేని భయానక వాతావరణం ఈ ఎన్నికల్లో కనపడుతుందని అన్నారు. సమావేశంలో నగర ఉప అధ్యక్షులు మధురెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు బాబు, నగర నాయకులు మౌలానా, తలహ, నగర కార్యదర్శులు సులోచన, వెంకట సుబ్బమ్మ, నగర మహిళా అధ్యక్షురాలు లావణ్య పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ పరిరక్షణకు పోరాడదాం

కడప అర్బన్ : బిఎస్ఎన్ఎల్ పరిరక్షణకు పోరాటాల శరణ్యమని, ఈనెల 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ డాట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కళ్యా సుధాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో బిఎస్ఎన్ఎల్ ఇయు, ఎఐ బిడిపిఎ, సిసి డబ్ల్యూఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ ప్రజలకు ఎంతో సేవ చేస్తూ ఉందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని విమర్శించారు. ఆదాని, అంబానీలకు మేలు చేసే పని మాత్రమే చేస్తుందని చెప్పారు. ఫోర్ జి, ఫైవ్ జి సర్వీసులకు అవసరమైన పరికరాలను అందించకుండా ఇబ్బందులు పడుతుందని పేర్కొన్నారు. దీన్ని ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యాకూబ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, బిఎస్ఎన్ఎల్ ఇయు జిల్లా కార్యదర్శి ఆకుల సుబ్బారావు, నాయకులు సుబ్బరాయుడు, దస్తగిరి, ఉద్యోగులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

పంట నమోదు పరిశీలన

అట్లూరు : బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని అట్లూరు మండలంలో కమల కూరు, మన్నెంవారిపల్లి, మాడపురు, కామ సముద్రం, కుంభగిరి, తంబళ్ల గొంది, కొండూరు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇ- పంట నమోదు కార్యక్రమాన్ని మంగళవారం అధికారులు పరిశీలించారు. బద్వేల్ వ్యవసాయ సంచారకులు నాగ రాజు సర్వే నంబర్, ఖాతా నెంబరు, పంట రకం, నాటిన తేదీ, నీటి వనరు, విస్తీర్ణం ,సాగు పద్ధతులు వంటి అంశాలపై ఆరా తీశారు. క్షేత్ర స్థాయిలో రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామసముద్రం లో 140 ఏకరాలకుపైగా జొన్న సాగు చేశారని, జొన్నలు పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ.3180 కొనుగోలు చేస్తామన్నారు. ఇ- పంట నమోదు చేసుకుంటే అన్ని ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలు వర్తిస్తాయన్నారు.

'అత్యధిక రాబడి కోసం ఎల్ఐసి ఇండెక్స్ పాలసీ'

కడప అర్బన్ : రిస్క్ కవర్ తో పాటు, మంచి రాబడి లక్ష్యంగా 'ఎల్ఐసి ఇండెక్స్ ప్లస్' పేరుతో, తన 67 ఏళ్ల చరిత్రలో మొదటిసారిగా మారుతున్న ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎల్ఐసి ఒక నూతన పాలసీ ప్రారంభించిందని సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.గిరిధర్ అన్నారు. ఇన్వెస్టర్లు నేరుగా స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టాలంటే చాలా సాంకేతిక పరిజ్ఞానం, నిత్య జాగరూకత అవసరమని, ఎల్ఐసి ఇండెక్స్ పాలసీ ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చని అన్నారు. ఈ పాలసీ ద్వారా నెలకు కేవలం రెండున్నర వేల రూపాయలు కూడా పాలసీదారు ప్రీమియం రూపంలో చెల్లించవచ్చని, అందువల్ల ఇది సాధారణ ప్రజలకు కూడా అనువైందని అన్నారు.

'పదేళ్లు ఎమ్మెల్యేగా నగరానికి ఏమి చేశారు?'

ప్రజాశక్తి- కడప అర్బన్

ప్రజల ఓట్లతో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి నగరాభివృద్ధికి ఏమి చేశారని అంజాద్‌బాషాను టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి సూటిగా ప్రశ్నించారు. నగరంలోని తన నివాసంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది ఓటమి భయంతో టిడిపి పోస్టర్లను చించి వేయించే స్థాయికి దిగజారి పోయారని విమర్శించారు. 31వ డివిజన్‌లో టిడిపి స్టిక్కర్లు తొలగించారని విమర్శించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా నగరానికి ఏమి చేశారని అడిగితే తమపై సి ఫోర్ బాషా విమర్శలు చేయిస్తున్నారని పేర్కొన్నారు. టిడిపి కార్యకర్తల జోలికి వస్తే తాట తీస్తానని హెచ్చరించారు. వ్యక్తిగతంగా విమర్శలు మానుకోవాలని హితబోధ చేశారు. సచివాలయ ఉద్యోగులు, వాలంటరీలు కొందరు వైసిపి ఏజెంట్లలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. టిడిపి కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి మాట్లాడుతూ ఓటరు తుది జాబితాలో మృతులు, డబుల్ ఎంట్రీలు 20వేల పైబడి ఉన్నాయని, అధికారులు వాటిని తొలగించాలని పేర్కొన్నారు. 70వ బూత్‌లో 700 మందిని దొంగ ఓటర్లను చేర్చారని చెప్పారు. అధికారులు విచారించి డెత్, డబుల్ ఎంట్రీలను తొలగించాలని, లేనిపక్షంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరిస్తామని ఆమె హెచ్చరించారు.

ప్రయివేట్ రుణయాప్ ఉచ్చులో పడొద్దు

ప్రజాశక్తి- కడప అర్బన్

దైనందిన, వ్యాపార అవసరాల నిమిత్తం ప్రజలు ప్రయివేట్ రుణ యాప్ లను ఆశ్రయించి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని, రుణ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని నాబార్డ్ జిల్లా డిడిఎం బి. విజయ విహారి పేర్కొన్నారు. రాయలసీమ హరిజన, గిరిజన, వెనుకబడిన, మైనార్టీ సేవా సమాజం ఆధ్వర్యంలో మంగళవారం హోటల్ మయూర గార్డేనియాలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీఫండ్స్ సహకారంతో రైతు ఉత్పత్తిదారుల సంఘ సభ్యులకు 'పొదుపు ఖాతాదారుల ఆర్థిక విద్య' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిడిఎం మాట్లాడుతూ ప్రయివేట్ రుణ యాపుల ఉచ్చులో పడవద్దని సూచించారు. రుణాలు తీసుకున్న తర్వాత అధిక వడ్డీలు చెల్లించలేక, వారి వేధింపులు భరించలేక ఎంతో మంది ప్రాణాలు తీసుకుంటున్నారని తెలిపారు. తక్కువ వడ్డీకే అనేక ప్రభుత్వ బ్యాంకులు వివిధ రుణాలను మంజూరు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో పెరిగిపోయిన సైబర్ నేరాల పట్ల ప్రజలు, రైతులు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ బ్యాంకింగ్ కార్యకలాపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్‌హెచ్‌జిబిఎం ఎస్ ఎస్ డైరెక్టర్ బి.వి.రత్నం మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ప్రజలకు, రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిండికేట్ బ్యాంక్ రిటైర్డ్ ఆర్ఎం రఘునాథరెడ్డి, ఎస్‌బిఐ లైఫ్ రిటైర్డ్ ఏరియా మేనేజర్ కె. నాగరాజు రెడ్డి పాల్గొన్నారు.

రామసముద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష

బి.కోడూరు: మండలం పరిధిలోని రామసముద్రం గ్రామ సచివాలయం పరిధిలో ఎంపిడిఒ విజయభాస్కరరావు ఆధ్వర్యంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వచ్చిన వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 5 లక్షల ఉచిత వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న విలేజ్ హెల్త్ క్యాంపుల ద్వారా ప్రతి ఒక్కరూ వైద్య సేవలు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ వినీత్ రాజు, డాక్టర్ ఉదయ్ కిరణ్ మండల వైసిపి కన్వీనర్ లక్ష్మిరెడ్డి, బి. కోడూరు పిహెచ్‌సి వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ స్థల సేకరణలో యంత్రాంగం విఫలం

ఏళ్లు గడుస్తున్నా ఫలించని స్థల సేకరణ-దట్టమైన పొగతో పరిసర పంట పొలాలకు నష్టం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట నగర పంచాయతీకి డంపింగ్ యార్డ్ సమస్య వెంటాడుతూనే ఉంది. 2012లో గ్రామపంచాయతీ నుండి నగర పంచాయతీగా రూపాంతరం చెందినప్పటికీ అభివృద్ధిలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. ఆది నుండి మొన్నటి వరకు కడప రోడ్డులోని జిల్లా పరిషత్ కుంట పోరంబోకు స్థలాన్ని డంపింగ్ యార్డ్‌గా వినియోగించేవారు. చుట్టూ ఉన్న నివాసితులు డంపింగ్ యార్డ్‌ను వ్యతిరేకించడంతో కడప-తాడిపత్రి జాతీయ రహదారికి అనుకొని జువారి రైల్వే స్థలంలో తాత్కాలికంగా డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేశారు. నగర పంచాయతీలో శానిటేషన్ కార్మికులుగా 18 మంది రోజువారీ కార్మికులు, 29 మంది ఆప్కోస్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వారు పట్టణంలో రోజుకు 12 టన్నుల చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలిస్తున్నారు. అంటే నెలకు సరాసరి 360 టన్నుల చెత్తను సేకరిస్తున్నారు. ఇందులో ఒకటి లేదా రెండు లోడ్ల చెత్త అనగా 10 నుండి 20 టన్నుల పొడి చెత్తను మాత్రమే సమీప సిమెంట్ కర్మాగారానికి తరలిస్తున్నారు. మిగిలిన చెత్తను జాతీయ రహదారి పక్కనే నిప్పు పెడుతున్నారు. దీంతో దట్టమైన పొగ కమ్ముకొని ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మాంస వ్యర్థాలను కూడా కుప్పలుగా వేస్తుండడంతో దుర్వాసనతో ప్రజలు అల్లాడిపోతున్నారు. గాలి వీస్తే డంపింగ్ యార్డ్‌లోని పేపర్లు, కవర్లు, చెత్త స్థానిక

నిప్పు పెట్టడంతో వ్యాపిస్తున్న దట్టమైన పొగ , చెత్త పేరుకుపోవడంతో బీడుగా మారుతున్న పొలాలు

పంట పొలాల్లోకి చేరుతోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇది సేద్యాలకు అడ్డంకిగా ఉందని, భూ సారం దెబ్బతిని దిగుబడి తగ్గుతోందని రైతులు వాపోతున్నారు. డంపింగ్ యార్డ్ స్థల సేకరణలో యంత్రాంగం పూర్తిగా విఫలమైందని స్థానికులు పేర్కొంటున్నారు. ఎంతమంది పాలకులు, అధికారులు మారినా ఫలితం శూన్యమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల ఇబ్బందులను గుర్తించి, చిత్తశుద్ధితో డంపింగ్ యార్డ్ స్థల సేకరణ చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు.

బెస్ట్ యాక్షన్ హీరోగా సింగం మహేష్

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

బెస్ట్ యాక్షన్ హీరో అవార్డుతో మహేష్‌రెడ్డి

తిరుపతిలో జరిగిన ఇండియన్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2020 నుండి 24 వరకు విడుదలైన సినిమాలకు అవార్డులను ప్రదానం చేశారు. ఇందులో భాగంగా 302 సినిమాకుగాను బెస్ట్ యాక్షన్ హీరోగా ఎర్రగుంట్లకు చెందిన ప్రముఖ నటుడు సింగం మహేష్‌రెడ్డికి అవార్డు దక్కింది. అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో ఫిలిం అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. సింగం మహేష్‌కు అవార్డు రావడంతో పట్టణంలోని పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి మాట్లాడుతూ ఇద్దరం కలిసి పలు చిత్రాల్లో నటించామని, సింగం మహేష్‌కు అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో సినీ కళాకారులు, కెమెరామెన్లు, డైరెక్టర్లు, సినీ పరిశ్రమకు సంబంధించిన 24 క్రాఫ్స్ పాల్గొన్నారు.

ఇవిఎం మిషన్లపై అవగాహన

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని రూట్ నెంబర్ 24లో ఉన్న కె.తిమ్మాపురం, రాజుగురువాయపల్లె, కొత్తపల్లెలోని పోలింగ్‌స్టేషన్లలోసోమవారం ఎలక్షన్ సెక్టోరియల్ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి, సిఐ దస్తగిరి ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటు వేసే విధానం, ఇవిఎం మిషన్ పనితీరు గురించి ఎన్నికల అధికారి నవతేజ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ఉపయోగం

ప్రజాశక్తి - చాపాడు

ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదలందరికీ నాణ్యమైన వైద్యం అందుతుందని ఎంపిపి టి.లక్షుమయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని లక్ష్మిపేట గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని ప్రజలందరికీ వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వం అన్ని రకాల వసతులతో కూడిన వైద్య సిబ్బందిని ప్రజల వద్దకే పంపుతోందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మహబూబ్ బీ, ఈఓపీఆర్డీ రాధాకృష్ణ వేణి, వైసిపి నాయకులు నారాయణరెడ్డి, జయరాజు, సిహెచ్‌ఒ మహాదేవ యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి రాఘవయ్య, ఆశ నోడల్ పర్సన్ సుకన్య, సూపర్‌వైజర్ సరస్వతి, హెల్త్ అసిస్టెంట్స్ భాస్కర్, రమేష్, నారాయణరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విభిన్నప్రతిభావంతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

తమను ప్రభుత్వం ఆదుకోవాలని విభిన్న ప్రతిభావంతులు కోరారు. ఆ మేరకు మంగళవారం వారు అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో సమావేశమయ్యారు. తమ సమస్యల పరిష్కారానికి చేయూతనివ్వాలని ఆల్ అఫ్ యు విభిన్నప్రతిభావంతుల సేవ సొసైటీ గౌరవ అధ్యక్షులు వై.చలపతి రావు, అధ్యక్షులు అఫ్జల్ ముఖ్యమంత్రిని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల్లో వెనుకబడిన వర్గం విభిన్న ప్రతిభావంతులన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తమ సంక్షేమంపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కాజా మొహిద్దీన్, అబ్దుల్ రషీద్, యదార్థుడు, కొండమ్మ, లక్ష్మి, సూరయ్య, మహేష్ పాల్గొన్నారు.

నూతన ధర్మకర్తలకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని శ్రీ మట్టమల్లేశ్వర స్వామి, శ్రీ రంగనాథ స్వామి ఆలయ నూతన ధర్మకర్తలకు సంబంధించి ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని ఇఒ రమణ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే పులివెందుల పట్టణంలోని అంకాలమ్మ దేవస్థానం, వేముల మండలం నల్లచెరువుపల్లె మోపురి భైరవేశ్వర స్వామి దేవస్థానంలో కూడా ఆసక్తి గలవారు నూతన ధర్మకర్తలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు పట్టణంలో ఉన్న శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి కల్యాణమండపం వద్ద ఉన్న ఇఒ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ భాస్కర్ మృతి

- పలువురు నేతల సంతాపం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

పి.భాస్కర్ (ఫైల్‌ఫొటో)

గండికోట మాజీ సర్పంచ్ పోతనబోయిన భాస్కర్ (40) మంగళవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. బంధువుల సమాచారం మేరకు.. భాస్కర్ పట్టణంలోని నీళ్ల ట్యాంక్ వీధిలో నివసిస్తున్నారు. భాస్కర్ సొంత గ్రామం గండికోట. గ్రామంలో మంచి పేరు ఉండడం వల్ల 2022 వరకు సర్పంచ్‌గా పనిచేశారు. తర్వాత నిమ్మకాయల వ్యాపారం చేస్తూ పట్టణంలో ఉంటున్నారు. నిమ్మకాయలను బెంగళూరుకు తీసుకెళ్లి వ్యాపారం చేసి మంగళవారం తెల్లవారుజామున ఇంటికి వచ్చారు. మళ్లీ వెంటనే ప్రొద్దుటూరుకు చెందిన వ్యక్తులు ఫోన్ చేయడంతో ఇంటి నుంచి వెళ్లారు. వెళ్లిన పది నిమిషాలకే ప్రొద్దుటూరు రహదారిలోని బైపాస్ రోడ్డు వద్ద వాహనం ఢీకొనడంతో భాస్కర్ కుడి కాలు, తలకు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న భాస్కర్ తండ్రి, బంధువులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. భాస్కర్ తండ్రి, బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ సుబ్బారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పలువురు నేతల సంతాపం

మాజీ సర్పంచ్ పి.భాస్కర్ చనిపోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆసుపత్రి వద్ద, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, గండికోట సర్పంచ్ కామాటి గురు ఈశ్వర్ పలువురు టిడిపి, వైసిపి నేతలు వచ్చి సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుడికి కూతురు, కుమారుడు ఉన్నారు. అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

పట్టు పురుగుల పెంపకంపై దృష్టి పెట్టాలి

అవగాహన కల్పిస్తున్న సిరికల్చర్ జిల్లా అధికారి శ్రీనివాసులురెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

పట్టు పురుగుల పెంపకంపై రైతులు దృష్టి పెట్టాలని, అధిక ఆదాయాన్నిస్తుందని సిరికల్చర్ జిల్లా అధికారి శ్రీనివాసులురెడ్డి కోరారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమీపంలోని వైఎస్ఆర్ సభా భవనంలో మంగళవారం పట్టు పరిశోధన విస్తరణ కేంద్రం ఆధ్వర్యంలో పట్టు పురుగుల పెంపకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టు పురుగుల సాగు చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. హెక్టార్‌కు ఎస్సీ, ఎస్టీలకు 90 శాతం సబ్సిడీతో ఇతరులకు 75 శాతం సబ్సిడీతో పట్టు పురుగుల పంట సాగుకు కావాల్సిన యాంత్రిక పరికరాలు, మొక్కలు ఇస్తుందన్నారు. పట్టు పురుగులు పెంపకం కోసం షెడ్ నిర్మాణానికి రైతులకు రూ.4 లక్షలు విడతలవారీగా మంజూరు చేస్తారన్నారు. మొక్కలకు కూడా యూనిట్‌కు రూ.18 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. హెక్టార్‌లో పట్టు పురుగుల పంటను సాగు చేస్తే ఎడాదికి రైతుకు దాదాపు రూ.6 లక్షల వరకు ఆదాయం వస్తుందని వివరించారు. జిల్లా వ్యాప్తంగా 1200 ఎకరాల్లో పట్టు పురుగుల పెంపకం ఉందన్నారు. ఈ ఏడాదిలో 400 ఎకరాల్లో పట్టు పురుగుల సాగు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రైతులకు నూతన పరిజ్ఞానం పెంచుతున్నట్లు పేర్కొన్నారు. అవగాహన కార్యక్రమంలో సిరి కల్చర్ ఎస్ఒ రామ శివ దీక్షతులు, జాయింట్ డైరెక్టర్ శాస్త్రవేత్త కిరణ్‌కుమార్, మాజీ వైస్ ఛాన్సలర్ రామకృష్ణారెడ్డి, ఎంపిడిఒ సంపతి దివిజా, పులివెందుల ఎఎస్ఒ భాస్కర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

'వరద' పార్టీలోనే లేరు.. టికెట్ ఎలా కేటాయిస్తారు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మాజీ ఎమ్మెల్యే ఎన్.వరదరాజులరెడ్డి టిడిపిలో లేరని.. ఆయన పార్టీ సభ్యత్వాన్ని రెన్యువల్ కూడా చేసుకోలేదని.. కాంగ్రెస్ పార్టీ సభ్యుడుగా కొనసాగుతున్న వారికి టిడిపి అధిష్టానం టికెట్ ఎలా కేటాయిస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం.లింగారెడ్డి పేర్కొన్నారు. వైఎంఆర్ కాలనీలోని తన కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కుమారుడు కొండారెడ్డి అని సామాజిక మాధ్యమాల్లో పుకార్లు షికార్లు చేస్తున్నాయని, అసలు వీరు టిడిపిలోనే లేరని తెలిపారు. అలాంటిది వారికే టికెట్ అని ప్రచారం సాగించడం సబబు కాదన్నారు. టిడిపి అధిష్టానం వారికి టికెట్ కేటాయిస్తే తాము రాజకీయ సన్యాసం తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు. ఇన్నాళ్లు పార్టీ కోసం కష్టపడ్డ నాయకులు, కార్యకర్తల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. గతంలో వరదపై తాను 30 వేల ఓట్ల మెజారిటీతో గెలిచానని తెలిపారు. 2014లో వరదకు కేటాయించిన అధికార పార్టీ ఇన్‌ఛార్జి పదవిని దుర్వినియోగం చేశారన్నారు. వరద టిడిపిలో చేరినా తాను సహించేదిలేదని హెచ్చరించారు. వరద, ఆయన కుమారుడు టిడిపి తరపున పోటీ చేస్తే వైసిపి 70వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తుందని లింగారెడ్డి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి ముక్తియార్ మాట్లాడుతూ వరద ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, గతంలో తాము లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరితే అందుకు వరద అడ్డగించారని పేర్కొన్నారు. వైసిపితో కుమ్మక్కై ఆయన పనులు చేసుకున్నారన్నారు. ఇవి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ వరద గతంలో అన్ని పార్టీలకు దూరంగా ఉన్నానని చెప్పి అధికార పార్టీతో కుమ్మక్కయ్యారని విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దస్తగిరి, టప్పబాషా, సుబ్బరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి

ఇళ్ల రిజిస్ట్రేషన్లలో అధికారుల నిర్లక్ష్యం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

బాధితులతో వాగ్వాదం చేస్తున్న విఆర్ఒ శారదమ్మ, పక్కనే వేచి ఉన్న వృద్ధురాలు

ప్రజలకోసం పని చేయాల్సిన అధికారులు.. కార్యాలయాల్లో అందుబాటులో ఉండాల్సిన అధికారులు అందుకు విరుద్ధంగా ఉంటున్నారు. ప్రభుత్వం జగనన్న కాలనీలు పేదల కోసం నిర్మిస్తోంది. వాటికి ఇవ్వాల్సిన నిధులను కూడా సకాలంలో అందిస్తూ.. పేదల సొంత ఇంటి కల నెరవేరుస్తోంది. జగనన్న కాలనీల్లో ప్రజలకు ఇచ్చిన స్థలాన్ని ప్రభుత్వం ఉచితంగా లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేయిస్తోంది. ఈ నేపథ్యంలో ఎర్రగుంట్ల మండలం తిప్పలూరు గ్రామంలో మరియమ్మ అనే వృద్ధురాలిని రెవెన్యూ అధికారులు సచివాలయం వద్దకు రిజిస్ట్రేషన్ కోసం రమ్మన్నారు. కానీ గంటలు గడిచిపోతున్నా సంబంధిత అధికారులు సచివాలయం వద్దకు రాకపోవడంతో ఆమె తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నిలబడలేని.. కూర్చోలేని పరిస్థితిలో వృద్ధురాలు ఉందని రెవెన్యూ అధికారులకు చెప్పినా స్పందించలేదని వాపోయారు. విఆర్ఒ శారదమ్మ ఆలస్యంగా రావడమేకాక మీటింగులకు పోకూడదా అంటూ బాధితులపై కోపంతో ఊగిపోయారు. మీటింగులు ఉన్నప్పుడు నడవలేని, కూర్చోలేని వారిని ఎందుకు పిలిచారంటూ బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం రిజిస్ట్రేషన్ అధికారులు ఎప్పుడు వస్తారో కూడా సచివాలయ ఉద్యోగులు సమాచారం ఇవ్వడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి

సిఐలు శంకర్‌రెడ్డి, బాలమద్దిలేటి

పులివెందుల రూరల్ : రానున్న ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలను పర్యవేక్షించాలని, అలాగే చెడు నడతగల వారిపై ప్రత్యేకదృష్టి సారించాలని అర్బన్ సిఐ శంకర్‌రెడ్డి, రూరల్ సిఐ బాల మద్దిలేటి తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం వారు ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు రానున్న ఎన్నికల్లో పోలీసుల విధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిరోజు వాహనాల తనిఖీలు చేపట్టాలన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో నిత్యం పర్యటిస్తూ శాంతిభద్రతలు ఉల్లంఘించే వారిపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ అరుణ్‌రెడ్డి, ఎఎస్ఐలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అభినందనలు

పులివెందుల రూరల్ : నగరిగుట్ట సచివాలయానికి చెందిన జెఎన్‌టియు కళాశాల బీటెక్ విద్యార్థినులు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా స్థాయిలో ప్రొద్దుటూరు టీంపై విజయం సాధించారు. వీరిని మంగళవారం మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కమిషనర్ రమణారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు ఆటల్లో కూడా ఇంత గొప్ప నైపుణ్యాన్ని కనబరిచిన మీరు ఫైనల్స్‌లో కూడా విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్ కోడి రమణ, డేనియల్ బాబు, రాజేష్ నాయుడు, సుంకర రవి, కాలనీ రవి, ప్రశాంత్, రాజ పాల్గొన్నారు.

విభజన హామీలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర విభజన హామీలను విస్మరించిందని డివైఎఫ్ఐ జమ్మలమడుగు పట్టణ కార్యదర్శి నంద్యాల తులసీశ్వర్ యాదవ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఎన్జీఒ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్లల్లో విభజన హామీలు ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. మొన్న బడ్జెట్ సమావేశాల్లో కూడా విభజన హామీలు ప్రత్యేక హోదా, కడప ఉక్కు, రాయలసీమకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. సమావేశంలో ప్రతాప్, నవీన్ పాల్గొన్నారు.

కనీస వసతులు కల్పించే వరకూ ధర్నా

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

అమృత్‌నగర్ వాసులకు కనీస వసతులు కల్పించే వరకూ ధర్నా కొనసాగిస్తామని సిపిఎం పట్టణ కార్యదర్శి కె.సత్యనారాయణ తెలిపారు. ఆ మేరకు సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా మంగళవారానికి 14వ రోజుకు చేరుకుంది. గతంలో అధికారులు పట్టాలిచ్చి.. కనీస వసతులు కల్పించకుండా ఆటాడుకుంటున్నారని మండిపడ్డారు. నీరు, విద్యుత్, రోడ్డు వంటి సౌకర్యాలు లేకుండా లబ్ధిదారులు ఎలా ఇంటి నిర్మాణాలు చేపడుతారని ఆయన ప్రశ్నించారు. ధర్నాలో లత, హసీనా, షాబిర్ బాబు, మధు, జోసెఫ్, రమణ, హుస్సేన్ బాషా, పార్వతి, రాములమ్మ, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాజీ ప్రధానులను మోడీ విమర్శించడం శోచనీయం

- పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

భారత మాజీ ప్రధానులైన నెహ్రూ, ఇందిరమ్మలపై పార్లమెంటు సాక్షిగా ప్రధాని నరేంద్రమోడీ విమర్శించడం గర్హనీయమని పిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పండిట్ నెహ్రూ స్వాతంత్ర్య సమరయోధుడన్నారు. సంపన్న కుటుంబంలో పుట్టి దేశం కోసం 9ఏళ్లపాటు దుర్భర జైలు జీవితాన్ని గడిపిన దేశ భక్తుడు అన్నారు. పంచవర్ష ప్రణాళిక ప్రాణదాత, ప్రాజెక్టులు, పరిశ్రమలు ఆధునిక దేవాలయాలని అభివర్ణించిన దార్శనికుడు నెహ్రూ అన్నారు. ఇందిరమ్మ గొప్ప పరిపాలనాదక్షురాలని పేర్కొన్నారు. గరీబ్ హఠావో, 20 సూత్రాల కార్యక్రమం, హరితవిప్లవం, బ్యాంకుల జాతీయకరణ, బంగ్లాదేశ్ విమోచన ఇందిరమ్మ పరిపాలనాదృక్షతకు నిదర్శనమన్నారు. ఆంజనేయుని ముందు పిల్లకోతులు కుప్పిగంతులు వేసినట్లుంది బిజెపి నాయకుల వైఖరి అన్నారు. జగన్ పాలనలో నవరత్నాలు నవమోసాలుగా తయారైనట్లు విమర్శించారు.

రోడ్డు ప్రమాద బాధితులకు సాయం చేయండి

- రవాణా శాఖ అధికారులు సురేష్‌రెడ్డి, ప్రసాద్

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

రోడ్డు ప్రమాద బాధితులను గుర్తించిన వెంటనే వారికి అన్ని సహాయ సహకారాలు అందించి, వెంటనే చికిత్స పొందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్, ఎంవిఐ ఇన్‌స్పెక్టర్లు సురేష్‌రెడ్డి, ప్రసాద్ కోరారు. అలాంటి వారికి ప్రభుత్వం నగదు బహుమతి కూడా ఇస్తుందన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు మంగళవారం వారు గోడపత్రాలను అతికించే కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ కానిస్టేబుల్ మధుసూదన్, ట్రాఫిక్ కానిస్టేబుళ్లు, కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రెండో రోజూ కొనసాగిన ఆర్‌టిపిపి ఉద్యోగుల ధర్నా

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని థర్మల్ తాప విద్యుత్ కేంద్రం (ఆర్‌టిపిపి)లో వేతనాలపై రెండోరోజు మంగళవారం కూడా ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. పవర్ హౌస్ గేటు వద్ద ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు యూనియన్స్, అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ తమకు రావలసిన వేతనాలను ప్రతి నెల సమయానికి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉద్యోగ యూనియన్ నాయకులు, అసోసియేషన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కదిరి
I.P.NO: 8/2023
Between:
సయెద్ మహమ్మద్ ఆరిఫ్ **...Petitioner**
మరియు
షేక్ షబ్బీర్ అహ్మద్ మరియు ఇతరులు
...Respondents
R1: షేక్ షబ్బీర్ అహ్మద్ S/o షేక్ టోపీ పీరా,
R2: షేక్ కరిమున్ W/o షేక్ షబ్బీర్ అహ్మద్ both are residing at D.No.10-733, ఇస్లాంపుర స్ట్రీట్, Near గంగమ్మ టెంపుల్, ప్రొద్దుటూరు, Y.S.R కడప జిల్లా .
పై పిటీషన్ లోని 1వ మరియు 2వ ప్రతివాదులకి నోటీసులు
పై INCOLVENCY PETITION ను సయెద్ మహమ్మద్ ఆరిఫ్, పై కోర్టులో షేక్ షబ్బీర్ అహ్మద్ మరియు ఇతరులు పై దాఖలు చేసి ఉన్నారు. పై INCOLVENCY PETITION లో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం ఘనమైన కోర్టు వారు 15/02/2024 వ తేదిన వాయిదా వేసియున్నారు. కావున మీరు 15/02/2024 వ తేదిన ఉదయం 10:30 గంటలకు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో ఘనమైన కోర్టు వారు పై పిటీషన్‌ని మీ పరోక్షముగా తీర్మాణించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:15/02/2024
స్థలం:కదిరి
జి.గురులింగస్వామి, బి.ఎ., బి.ఎల్.,
పిటీషనర్ తరుపు వకీలు, కదిరి.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE : KAMALAPURAM
O.S.NO. 54 / 2022
Y.S.Pavan Kumar Reddy S/O Y.S. Subba Reddy, aged about 33 years, Balapanuru Village and Post, Simhadrip uram Mandal, Kadapa District.
...Plaintiff
Vs
M.Venkateswarlu having died his L.Rs.
D.2. Manjula Venkata Raju Son of Late Venkates warlu, aged about 38 years,
D.3. Manjula Bala Raju Son of Late Venkates warlu, aged about 36 years, both are residing at D.No.7/70, Krishna Nagar, Kalamalla village and Post, Yerraguntla Mandal, Kadapa District.
2,3 వ ప్రతివాదులకు సమునులు
పై నెంబరు గల దావాను పై కనపరిచిన వాది రాజశ్రీ పై కోర్టునందు దావా ప్రోనోటు బాకీ నిమిత్తం రాజశ్రీ పై కోర్టు యందు M.వెంకటేశ్వర్లు వారసులు అయిన మీపైన దావా దాఖలు చేయగా మీరు రాజశ్రీ పై కోర్టు యందు 26.02. 2024 న ఉ.10.30 ని॥లకు మీరుస్వయముగాకానీ లేదా వకీలుద్వారా కాని హాజరు అయి ఆక్షేపణలు ఏమైనా ఉన్న యడల తెలుపుకోవలసిఉన్నది. లేనియడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది: 26.02.2024
//By Court Order//
B.SREENIVASULU, B.A.,LL.B.
Advocate,
Kamalapuram.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: KAMALAPURAM
O.S.NO. 48 / 2022
Devireddi Siva Rami Reddy S/O Rama Krishna Reddy, aged about 60 years, Hindu, Cultivation, residing at Vulimella Village and Post, Pulive ndula Mandal, Kadapa District.
...Plaintiff
Vs
M.Venkateswarlu having died his L.Rs.
D.2. Manjula Venkata Raju Son of Late Venkates warlu, aged about 38 years,
D.3. Manjula Bala Raju Son of Late Venkates warlu, aged about 36 years, both are residing at D.No.7/70, Krishna Nagar, Kalamalla village & Post, Yerraguntla Mandal, Kadapa District.
2,3 వ ప్రతివాదులకు సమునులు
పై నెంబరు గల దావాను పై కనపరిచిన వాది రాజశ్రీ పై కోర్టునందు దావా ప్రోనోటు బాకీ నిమిత్తం రాజశ్రీ పై కోర్టు యందు M.వెంకటేశ్వర్లు వారసులు అయిన మీపైన దావా దాఖలు చేయగా మీరు రాజశ్రీ పైకోర్టు యందు 16.02.2024న ఉ.10.30 ని॥లకు మీరుస్వయముగాకానీ లేదా వకీలు ద్వారా కాని హాజరు అయి ఆక్షేపణలు ఏమైనా ఉన్నయడల తెలుపుకోవలసిఉన్నది. లేనియడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది: 16.02.2024
//By Court Order//
B.SREENIVASULU, B.A.,LL.B.
Advocate,
Kamalapuram.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE : KAMALAPURAM
I.A.NO. 204 / 2022 in
O.S.NO. 54 / 2022
Y.S.Pavan Kumar Reddy S/O Y.S. Subba Reddy, aged about 33 years, Hindu, Balapanuru Village &Post, Simhadripuram Mandal, Kadapa District.
...Petitioner/Plaintiff
Vs
M.Venkateswarlu having died his L.Rs.
R.2. Manjula Venkata Raju Son of Late Venkates warlu, aged about 38 years,
R.3. Manjula Bala Raju Son of Late Venkates warlu, aged about 36 years, both are residing at D.No.7/70, Krishna Nagar, Kalamalla village and Post, Yerraguntla Mandal, Kadapa District.
2,3వ RESPONDENTS నోటీసులు
పై నెంబరు గల దావాను పై కనపరిచిన పిటిషనరు /వాది రాజశ్రీ పై కోర్టునందు దావా ప్రోనోటు బాకీ నిమిత్తం రాజశ్రీ పై కోర్టు యందు M.వెంకటేశ్వర్లు వారసులు అయిన మీపైన దావా దాఖలు చేసి, అలాగే పిటిషన్ షెడ్యులు ఆస్తి జాప్తి చేయ కోరుచూ రాజశ్రీ పై కోర్టు యంమీరుస్వయముగాకానీ లేదా వకీలుద్వారా కాని హాజరు అయి ఆక్షేపణలు ఏమైనా ఉన్నయడల తెలుపుకోవలసిఉన్నది. లేనియడల మీకు పరోక్షముగా దాఖలు చేయగా 2,3వ respondents అయిన మీరు రాజశ్రీ పై కోర్టు యందు 26.02.2024 న ఉ.10.30 ని॥లకు తీర్మానించబడును.
వాయిదా తేది: 26.02.2024
//By Court Order//
B.SREENIVASULU, B.A.,LL.B.
Advocate, Kamalapuram.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: KAMALAPURAM
I.A.NO. 174 / 2022 in
O.S.NO. 48 / 2022
Devireddi Siva Rami Reddy S/O Rama Krishna Reddy, aged about 60 years, residing at Vulimella Village&Post, Pulivendula Mandal, Kadapa District. **...Petitioner/Plaintiff**
Vs
M.Venkateswarlu having died his L.Rs.
R.2. Manjula Venkata Raju Son of Late Venkates warlu, aged about 38 years,
R.3. Manjula Bala Raju Son of Late Venkates warlu, aged about 36 years, Business, both are residing at D.No.7/70, Krishna Nagar, Kalamalla village and Post, Yerraguntla Mandal, Kadapa District.
2,3వ RESPONDENTS నోటీసులు
పై నెంబరు గల దావాను పై కనపరిచిన పిటిషనరు /వాది రాజశ్రీ పై కోర్టునందు దావా ప్రోనోటు బాకీ నిమిత్తం రాజశ్రీ పై కోర్టు యందు M.వెంకటేశ్వర్లు వారసులు అయిన మీపైన దావా దాఖలు చేసి, అలాగే ఈ క్రింద కనపరిచిన ఆస్తి M.వెంకటేశ్వర్లు కు సంభందించినదని జాప్తి చేయ కోరుచూ రాజశ్రీ పై కోర్టు యందు దాఖలు చేయగా 2, 3వ Respondents అయిన మీరు రాజశ్రీ పై కోర్టు యందు 16.02. 2024న ఉ.10.30 ని॥లకు మీరుస్వయముగాకానీ లేదా వకీలు ద్వారా కాని హాజరు అయి ఆక్షేపణలు ఏమైనా ఉన్నయడల తెలుపుకోవలసి ఉన్నది. లేనియడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది: 16.02.2024
//By Court Order//
B.SREENIVASULU, B.A.,LL.B.
Advocate, Kamalapuram.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: KAMALAPURAM
O.S.NO. 215 / 2023
Muthukuri Lakshmi Devi, W/O Venkata Ramanaiah, aged about 45 years, Plot No.A-303, Dara Apartment, Mydukur Road, Proddatur Town and Mandal, Kadapa District.
...Plaintiff
Vs
Kadavakallu Sateesh Kumar having died his LRs
1. Parlagolla Sreedevi @ Kadavakallu Sreedevi W/O late K.Sateesh Kumar, aged about 45 years,
2. Kadavakallu Sai Riteesh minor S/O late K.Sateesh Kumar, aged about 19 years,
3. Kadavakallu Sai Bhavishya minor W/O late K.Sateesh Kumar, aged 13 years, 2&3 are minors represented by their natural guardian mother, all are residing Q.No.310 E-Type Apartment, R.T.P.P, Yerraguntla Mandal, Kadapa District.
...defendants
ప్రతివాదులకు సమునులు
పై నెంబరు గల దావాను పై కనపరిచిన వాది రాజశ్రీ పై కోర్టునందు దావా ప్రోనోటు బాకీ నిమిత్తం రాజశ్రీ పై కోర్టు యందు కడవకల్లు షతీష్ కుమార్ వారసులు అయిన మీపైన దావా దాఖలు చేయగా మీరు రాజశ్రీ పై కోర్టు యందు 18.03.2024న ఉ.10.30 ని॥లకు స్వయముగాకానీ లేదా వకీలుద్వారా కాని హాజరు అయి ఆక్షేపణలు ఏమైనా ఉన్నయడల తెలుపుకోవలసిఉన్నది. లేనియడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది: 18.03.2024
//By Court Order//
B.SREENIVASULU, B.A.,LL.B.
Advocate, Kamalapuram.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: KAMALAPURAM
I.A.NO. 582 / 2023 in
O.S.NO. 215 / 2023
Muthukuri Lakshmi Devi, W/O Venkata Ramanaiah, aged about 45 years, Plat No.A-303, Dara Apartment, Mydukur Ro ad, Proddatur Town and Mandal, Kadapa District.
...Petitioner/Plaintiff
Vs
Kadavakallu Sateesh Kumar having died his LRs.
1. Parlagolla Sreedevi @ Kadavakallu Sreedevi W/o late K.Sateesh Kumar, aged about 45 years,
2. Kadavakallu SaiRiteesh minor S/o late K.Sateesh Kumar, aged about 19 years,
3. Kadavakallu Sai Bhavishya minor W/O late K.Sateesh Kumar, aged about 13 years, 2 & 3 are minors represented by their natural guardian mother, all are residing Q.No.310 E-Type Apartment, R.T.P.P, Yerraguntla Mandal, Kadapa District.
...Respondents/Defendants
1,2,3వ RESPONDENTS నోటీసులు
పై నెంబరు గల దావాను పై కనపరిచిన పిటిషనరు /వాది రాజశ్రీ పై కోర్టునందు దావా ప్రోనోటు బాకీ నిమిత్తం రాజశ్రీ పై కోర్టు యందు కడవకల్లు షతీష్ కుమార్ వారసులు అయిన మీపైన దావా దాఖలు చేసి, ఈ పిటిషన్ షెడ్యుల్ మొత్తాన్ని జాప్తి చేయ కోరుచూ రాజశ్రీ పై కోర్టు యందు దాఖలు చేయగా మీరు రాజశ్రీ పై కోర్టు యందు 18.03. 2024 న ఉ.10.30 ని॥లకు మీరుస్వయముగాకానీ లేదా వకీలుద్వారా కాని హాజరు అయి ఏమైనా ఆక్షేపణలు ఉన్నయడల తెలుపుకోవలసి ఉన్నది. లేనియడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది: 18.03.2024
//By Court Order//
B.SREENIVASULU, B.A.,LL.B.
Advocate,
Kamalapuram.